# ఖానాపూర్‌లో కలెక్టర్ పర్యటన

-సమీకృత మార్కెట్ నిర్మాణ పనుల పరిశీలన



**ఖానాపూర్ మే24 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో జిల్లా కలెక్టర్ వరుణ్ రెడ్డి పర్యటించినారు. ఖానాపూర్ పట్టణంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పట్టణంలో నిర్మితమవుతున్న సమీకృత మార్కెట్ నిర్మాణ పనులను, మున్సిపాలిటీ ఉద్యానవనం ను, నర్సరీ ని, మార్కెట్ యార్డు, ప్రభుత్వ దవాఖానా, స్టేడియం లను సందర్శించినారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాజురా సత్యం, కౌన్సిలర్ కురుమ శ్రీనివాస్, నాయకులు నాయిని సంతోష్, షబ్బీర్ పాష, మున్సిపల్ కమిషనర్ మనోహర్, తహాసిల్దార్ రాజ మోహన్,ఆర్.ఐ. రవీందర్ తదితరులు పాల్గొన్నారు.


# ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక

# సూర్య

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

గురువారం, 25 మే 2023 4 పేజీలు


# జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 24 మే సూర్య మేజర్ న్యూస్.**



అదనపు కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల భవనాలు, ఉప కేంద్రాల భవనాలు, అంగన్వాడి భవనాలు, మన ఊరు మనబడి పనులపై ఇంజనీరింగ్, విద్యాశాఖ, శిశు సంక్షేమ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు



సమావేశంలో పాల్గొన్న అధికారులు

కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల నిర్దేశిత లక్ష్యాన్ని త్వరితగతిన సాధించే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. జిల్లాలో మంజూరైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల భవనాలు, సిబ్బంది క్వార్టర్లు నిర్మాణం పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువచ్చే విధంగా అధికారులు దృష్టి సారించాలని, ఉప కేంద్రాల భవనాలు, ప్రహరీ గోడ నిర్మాణము పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామపంచాయతీ కార్యాలయాల పనులు,మరమ్మత్తులను పూర్తి చేయాలని, అంగన్వాడి భవనాలలో అవసరమైన మరమ్మత పనులను చేపట్టాలని తెలిపారు. కోలం ఆవాస ప్రాంతాలలో మంజూరైన అంగన్వాడి భవనాల నిర్మాణ పనులను పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువచ్చే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మన ఊరు మనబడి కార్యక్రమం మొదటి విడతలో ఎంపికైన పాఠశాలలో చేపట్టిన పనులను త్వరగా పూర్తిచేసి వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోగా సిద్ధం చేయాలని తెలిపారు. పాఠశాలలో చేపట్టిన మరమ్మత్తులు, త్రాగునీరు, మూత్రశాలలు,సౌచాలయాలు,డ్యూయల్ బెంచీలు ఇతర సంబంధిత పనులను పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, సంక్షేమ శాఖ అధికారి సావిత్రి, ఈ ఈ లు, డి ఈ లు,ఇంజనీరింగ్ అధికారులు,మండల విద్యాధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలి

**-రాష్ట్ర పౌర సరఫరాలు, వెనుకకడిని తరగతుల సంక్షేమశాఖ మంత్రి గంగుల కమలాకర్**

**మంచిర్యాల ప్రతినిధి,మే 24,సూర్య మేజర్ న్యూస్**



రైతులకు ఎలాంటి నష్టం కలుగకుండా ప్రభుత్వం చేపట్టిన పరితాయ్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర పౌర సరఫరాలు, వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ మంత్రి గంగుల



కమలాకర్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి పౌరసరఫరాల కార్పొరేషన్ చైర్మన్ రవిందర్ సింగ్, మేనేజింగ్ డైరెక్టర్ వి. అనిల్ కుమార్, ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు అదనపు కలెక్టర్లు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పౌర సరఫరాలు, వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ మంత్రి ధాన్యం కొనుగోళ్ళు దాదాపుగా చివరి దశకు చేరుకున్న తరుణంలో క్షేత్ర స్థాయిలో ధాన్యం సేకరణ ప్రక్రియను పర్యవేక్షించాలని, రైతుల సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం ఈసారి ముందస్తుగా ఏప్రిల్ 10వ తేది నుండే ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభించిందని, ఇప్పటి వరకు 4.55 లక్షల మంది రైతుల వద్ద నుంచి 28.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. వచ్చే 15 రోజుల్లో మిగతా ధాన్యం అంతా కొనుగోలు చేయడంపై జిల్లా కలెక్టర్లు దృష్టి సారించాలని, అత్యవసర పరిస్థితులలో ఇంటర్మీడియట్ గోదాములను వినియోగించుకోవాలని, రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైస్‌మిల్లులు, ఇంటర్మీడియట్ గోదాముల విషయంలో ఏమైనా ఇబ్బందులు తలెత్తినట్లయితే పొరుగున ఉన్న జిల్లా కలెక్టర్ల సహాయం తీసుకొని ధాన్యం కొనుగోలులో ఎలాంటి అవంతరాలు జరగకుండా చూడాలని తెలిపారు. సరిహద్దు జిల్లాల కలెక్టర్లు పక్క రాష్ట్రం నుంచి ఎటువంటి ధాన్యం మన కేంద్రాలకు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, రాష్ట్రంలోని ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చూడాలని తెలిపారు. ధాన్యం దిగుబడులకు అనుగుణంగా అదనంగా 400 కొనుగోలు కేంద్రాలను అందుబాటులో ఇంచడం జరిగిందని, అకాల వర్షాల కారణంగా రంగు మారిన, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తూ రైతుల సంక్షేమానికి కృష్ణ చేస్తుందని, 21 శాతం తేమ కలిగిన దాన్యాన్ని సైతం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌర సరఫరాలు, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, సహకార సంఘాల పాలకవర్గాల తోడ్పాటుతో పెద్ద ఎత్తున ధాన్యం నిల్వలను కొనుగోలు చేయడం సాధ్యపడిందని అభినందించారు. రైతుల నుండి ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు చేస్తూ, వాటిని భద్రపరిచేందుకు వీలుగా అవసరమైన చోట గిడ్డంగులను గుర్తించాలని సూచించారు. నాణ్యతా ప్రమాణాలకు లోబడి ఉన్న ధాన్యానికి తరుగు తీయకుండా రైతులకు పూర్తి స్థాయిలో మద్దతు ధర అందేలా పర్యవేక్షించాలని, ధాన్యం రవాణాకు అటంకాలు లేకుండా అదనపు వాహనాలను సమకూర్చుకోవాలని అన్నారు.జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 85 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు పూర్తయిందని, సంబంధిత ధాన్యాన్ని రైస్ మిల్లర్లకు ట్యాగ్ చేయడం జరిగిందని, రైస్ మిల్లులతో తగినంత స్థలం లేని పక్షంలో ధాన్యాన్ని ఇంటర్మీడియట్ గోదాములకు తరలించడం జరుగుతుందని తెలిపారు. రాబోయే రోజుల్లో 50 వేల మెట్రిక్ టన్నులు ధాన్యం వస్తుందని అంచనా ఉందని, కొనుగోలుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి. మధుసూదన్ నాయక్, మంచిర్యాల, రాజన్య మండల అధికారి దాసరి వేణు, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఎ. ప్రేమమ్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుతంగా ముట్టడి చేస్తుంటే దాడులు చేస్తే ఊరుకోం

**-దుంపల రంజిత్ కుమార్ ఐకేపీ వీవోఏల సంఘం ( సీఐటీయు) జిల్లా గౌరవ అధ్యక్షులు**



దండేపల్లి,మే24,సూర్య మేజర్ న్యూస్:దండేపల్లి మండలంలో ఐకేపీ వివోఎల ఉద్యోగుల సంఘం( సీఐటీయు ) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా అక్రమ అరెస్టులను ఖండిస్తూ డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా దుంపల రంజిత్ కుమార్ ఐకేపీ వీవోఏల సంఘం ( సీఐటీయు) జిల్లా గౌరవ అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఐకేపీ వివోఎల ఉద్యోగుల సంఘం (సీఐటీయు ) ఆధ్వర్యంలో ఐకేపీ వీవోఏల సమస్యలు పరిష్కరించాలని గత 38 రోజుల నుండి మండల కేంద్రాల్లో సమ్మె చేస్తున్నాం. రెండు రోజుల క్రితం రాష్ట్ర వ్యాప్తంగా శాంతియుతంగా అన్ని జిల్లాల్లో కలెక్టరేట్ ముట్టడిలు చేస్తున్న సందర్భంలో ప్రభుత్వం పోలీసులతో అక్రమ అరెస్టులు చేయడం,ముట్టడిలో ఉన్న గ్రామ సంఘాల మహిళలను ఇష్టం వచ్చినట్లు రోడ్డుపై లాక్కెళ్లడం,పిడి గుద్దులు గుద్దటం జరిగింది. ఈ దాడులను మేము ఖండిస్తున్నాం. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వీవోఏలపై కక్ష్య సాధింపు చర్యలు ఆపాలి. వీవోఏల న్యాయమైన డిమాండ్స్ పై ప్రభుత్వం స్పందించి సమ్మె పరిష్కారం కోసం ప్రభుత్వం చర్చలు జరపాలి.లేకుంటే ఈ నెల 29 న సెర్ప్ ఆఫీస్ ముట్టడి చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో లింగంపల్లి వెంకటేష్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, పొట్ట పోషం జిల్లా కోశాధికారి,అన్వర్ , అనిత, జిల్లా ఉపాధ్యక్షులు,మండల కమిటీ సభ్యులు శ్రీనివాస్, సత్తన్న, నీరజ, సంధ్య, హేమలత,విజయ, రాజేశ్వరి, సుస్మిత, సునీత,ఎండి హసీనా, లావణ్య,తదితరులు పాల్గొన్నారు.

# పరిధాన్యం కొనుగోలు లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలి

## -ప్రభుత్వ విప్, చెన్నూర్ నియోజకవర్గ శాసన సభ్యులు బాల్క సుమన్

**మంచిర్యాల ప్రతినిధి,మే 24,సూర్య మేజర్ న్యూస్:**

పరిధాన్యం కొనుగోలు కేంద్రాలకు కేటాయించిన కొనుగోలు లక్ష్యాలను త్వరగా జిల్లాలో ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పూర్తి చేయాలని ప్రభుత్వ విప్,చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యులు బాల్క సుమన్ అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ రాంబర్లో జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, జిల్లా అదనపు కలెక్టర్లు డి. మధుసూదన్ నాయక్, బి. రాహుల్,డి.సి.పి.సుధీర్ రామ్నాథ్ కేకన్‌లతో కలిసి జిల్లా వ్యవసాయ, పౌరసరఫరాల శాఖల అధికారులు, మంచిర్యాల రాజస్వ మండల అధికారి దాసరి వేణు, రైస్ మిల్లర్లతో పరిధాన్యం కొనుగోలు, రవాణా అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ రైతులకు ఎలాంటి నష్టం కలుగకూడదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వమే వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని, ఈ క్రమంలో జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లులకు కేటాయించిన లక్ష్యాలను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు, రైస్ మిల్లర్లు, ట్రాన్స్‌పోర్ట్ యజమానులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. రైతులకు ఇబ్బంది కలుగకుండా కల్లాలలో ధాన్యం లేకుండా చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేస్తామని తెలిపారు. రైతులు నిబంధనల మేరకు తప్ప, తాలు లేకుండా 17 శాతం కంటే తక్కువ తేమ ఉ డేలా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు.కొనుగోలు కేంద్రాల నుండి లైస్ మిల్లులకు తరలించిన ధాన్యాన్ని మిల్లుల యజమానులు త్వరగా దిగుమతి చేసుకొని వాహనాలను తిరిగి పంపించాలని, కాలయాపన చేసిన మిల్లులపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఇంకా కొనుగోలు చేయదగిన అంచనా లక్ష్యాలను రైస్ మిల్లర్లతో అనుసంధానమై త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు దృష్టి సారించాలని, వర్షాలు పడేలోగా వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేసే విధంగా అధికారులు, రైస్ మిల్లర్లు, లారీ ట్రాన్స్‌పోర్ట్ యజమానులు, పోలీసు, రవాణా శాఖల



అధికారులు, సెక్టార్ ఏజెన్సీలు అందరు సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. వానాకాలం సీజన్లో రైతులు ఇబ్బందులు పడకుండా వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు అవసరమైన ప్రణాళిక రూపొందించాలని, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైస్ మిల్లుల యజమానులు క్షేత్రస్థాయిలో రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ధాన్యాన్ని నిల్వ చేయడం, తరలించేందుకు అవసరమైన గన్నీ సంచులు సమకూర్చుకోవాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో ధాన్యం ఎక్కడా నిల్వ లేకుండా ట్యాగింగ్ చేసిన రైస్ మిల్లులకు తరలించడంతో పాటు మిగిలిన ధాన్యాన్ని గోదాములలో నిల్వ చేయడం జరుగుతుందని, చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యాన్ని తరలించే లారీ ట్రాన్స్‌పోర్ట్ ఏజెన్సీలను మండలాల వారిగా కేటాయించాలని తెలిపారు. నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయని రైస్ మిల్లులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు అన్ని శాఖల సమన్వయంతో ఆయిల్పామ్ పంట సాగుపై రైతులకు అవగాహన కల్పించి సాగు చేసే విధంగా ప్రోత్సహించాలని, ఆయిల్పామ్ పంట వలన కలిగే లాభాలను వివరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి కల్పన, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఎ. ప్రేమకుమార్,జిల్లా,రవాణా శాఖ అధికారి కిష్టయ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి.శేషాద్రి,ఎ.సి.పి.తిరుపతిరెడ్డి, రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు సల్మాను కాంతయ్య,లైస్ మిల్లర్లు, ట్రాన్స్‌పోర్ట్, ఏజెన్సీల ప్రతినిధులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏకరూప దుస్తులు జూన్ 1 లోపు విద్యార్థులకు అందించాలి

**జన్నారం మే 24 సూర్య మేజర్ న్యూస్**

జన్నారం మండలంలోని ప్రభుత్వ పాటశాలలోని విద్యార్థులకు ఏకరూప దుస్తులు జూన్ 1వ తేదిలోపు పంపిణి చేయాలని



మంచిర్యాల జిల్లా విద్యాదికారి యాదయ్య తెలిపారు. బుదవారం రోజున జిల్లా విద్యాదికారి యాదయ్య జన్నారం మండలంలోని పోనకల్ ఇందన్పల్లి కిష్టాపూర్ గ్రామాలలోని ప్రభుత్వ పాటశాలలను అయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా పాటశాలలలో జరుగుతున్న మన ఊరు మన బడి పథకం క్రింద జరుగుతున్న అభివృద్ధి పనులను అయన పరిశీలించారు. పనులు ప్రభుత్వ నిర్దేశిత సమయంలో నాణ్యతతో సంపూర్ణంగా పూర్తి చేయాలని మండలంలోని అన్ని పాటశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి విద్యతోపాటు మంచి నడవడిక లు నేర్పాలని విద్యార్థుల ఉత్తీర్ణత శాతం మంచిగా వచ్చే విదంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని అయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాదికారి యం విజయకుమార్ సెక్టోరియల్ అధికారి చౌదరి కిష్టాపూర్ కమాన్పల్లి పోనకల్ హెచ్ యం లు జాడి మురళి దాముక కమలాకర్ జాజాల శ్రీనివాస్ ఉపాధ్యాయులు గుండి నరహరి శర్మ గోవర్ధన్ లక్ష్మీనారాయణ వేణు సి ఆర్ పి లు శేఖర్ దయాకర్ లు పాల్గొన్నారు.

## జూన్ 1న స్థాయి సంఘ సమావేశాలు

### -జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నరేందర్

**మంచిర్యాల కలెక్టరేట్,మే 24,సూర్య మేజర్ న్యూస్:**

జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జూన్ 1వ తేదీన స్థాయి సంఘ సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నరేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 1వ తేదీన ఉదయం 10 గం.ల నుండి 11 గం.ల వరకు స్థాయి కమిటీ-2 (గ్రామీణాభివృద్ధి), ఉదయం 11 గం.ల నుండి మధ్యాహ్నం 12 గం.ల వరకు స్థాయి కమిటీ-3 (వ్యవసాయం), మధ్యాహ్నం 12 గ.ల నుండి 1 గ.ల వరకు స్థాయి కమిటీ-4 (విద్య, వైద్య సేవలు), మధ్యాహ్నం 1 గం.ల నుండి 2 గం.ల వరకు స్థాయి కమిటీ-5 (మహిళా సంక్షేమం), మధ్యాహ్నం 3గం.ల నుండి సాయంత్రం 4 గం.ల వరకు స్థాయి కమిటీ-6 (సాంఘిక సంక్షేమం), సాయంత్రం 4 గం.ల నుండి 5 గం.ల వరకు స్థాయి కమిటీ-7 (నిర్మాణ పనులు), స్థాయి కమిటీ-1 (ప్రణాళిక, ఆర్థిక) సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గౌరవ సభ్యులు, సంబంధిత అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలతో సకాలంలో హాజరు కావాలని తెలిపారు.

## 3 రోజుల్లో ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలి

### -కాంగ్రెస్ పార్టీ నాయకులు వినోద్ నాయక్

**కడెం, మే 24 సూర్య మేజర్ న్యూస్:**

కడెం మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఖానాపూర్ నాయకులు వినోద్ నాయక్



సందర్శించారు 3 రోజుల్లో ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేష్ నాయకులు బి రమేష్,శ్రీను గౌడ్ రైతులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూం ఇండ్ల జాబితా నుండి అనర్హులను తొలగించాలి

**కడెం, మే 24 సూర్య మేజర్ న్యూస్:**

కడెం మండలంలోని కన్నాపూర్ గ్రామపంచాయతీలో డబుల్ బెడ్ రూం ఇండ్ల జాబితాలో ఉన్న అనార్హులను తొలగించాలని చిన్న క్యాంప్ గ్రామస్తులు కడెం తహసిల్దార్ చిన్నయ్యకు బుధవారం ఒక వినతి పత్రం ద్వారా ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించాలని వారు కోరారు.




## సెత్వారీ సర్వే పూర్తి చేయాలని మంత్రికి విన్నపం

**లక్ష్మణ చాంద,మే 24, సూర్య మేజర్ న్యూస్**

నాల్గు దశాబ్దాలుగా అమలు కానీ గ్రామ సేతువారి సమస్య కోసం బుధవారం న్యూ వెల్మల్ గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు కలిసి మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డికి మరియు జిల్లా పాలనాధికారి



వరుణ్ రెడ్డికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి సేత్వారి చేయకపోవడం వలన దాదాపుగా ఒక 150 మంది రైతులు 200 ఎకరాలకు పట్టా పాస్ పుస్తకాలు లేక ప్రభుత్వ సంక్షేమ పథకాలైన రైతుబంధు రైతు బీమా రైతు రుణమాఫీ మరియు కనీసం ఆ రైతులు పండించిన పంటలను అమ్ముకోవడానికి అనర్హులుగా ఉన్నారన్నారు. గతంలో మంత్రి ఆదేశానుసారము సోను మండల తాసిల్దార్ ఆధ్వర్యంలో సర్వేయర్లతో గ్రామంలోని అన్ని వ్యవసాయ భూములను తిరుగుతూ 80 శాతం సర్వే పూర్తి చేయడం జరిగింది. మిగతా సర్వేను పూర్తి చేయాలని మంత్రికి తెలియజేయడం జరిగింది. దీనికి వారు సానుకూలంగా స్పందించి సాధ్యమైనంత త్వరలో గ్రామానికి సేతువారి అమలు చేసి అందరికీ పట్టా పాస్ పుస్తకాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఇందులో గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు రెమ్మాయి సాగర్, కోశాధికారి కొండా రవి, మాజీ సర్పంచులు రొడ్డ రాజేశ్వర్ తోట సాయన్న ఎలుగు రాజలింగం, వీ నర్సింగరావు, మెట్టు గంగాధర్,గౌడుగు భూమేష్ పాల్గొన్నారు.

## ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో క్రికెట్ కిట్ల పంపిణీ

**నిర్మల్ ప్రతినిది మే 24 సూర్య మేజర్ న్యూస్ :**

ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం పార్టీ జిల్లా కన్వీనర్ సయ్యద్ హైదర్ శాంతినగర్‌కు చెందిన పలువురు యువకులకు




క్రికెట్ కిట్లను పంపిణీ చేశారు. యువతకు అన్ని విధాలుగా ప్రోత్సాహాన్ని కల్పించి క్రీడలలో నైపుణ్యాన్ని పెంపొందింప చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ రవీందర్, కో-ఆర్డినేటర్ తబ్రేజ్ కార్యదర్శి సాయికుమార్ కార్యదర్శి యాసీన్ అల్తాఫ్ లాలా హజార్ మైనార్టీ సెల్ కోఆర్డినేటర్ ఫైసల్ బిగ్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య
గురువారం, 25 మే 2023

## బోర్ వెల్ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

**బెల్లంపల్లి మే 24 సూర్యా మేజర్ న్యూస్**

బెల్లంపల్లి నియోజకవర్గం బెల్లంపల్లి మండలం మాలగురిజాల గ్రామంలో ఎస్సీ కార్పొరేషన్ పథకం కింద లబ్ధిదారులకు మంజూరైన బోర్ వెల్ పనులను ముఖ్యఅతిథిగా హాజరై



ప్రారంభించిన బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య.ఈ కార్యక్రమంలో సర్పంచ్లు అశోక్ రాయమల్లు ఎంపీటీసీ శకుంతల-వెంకటేష్ వార్డుసభ్యుడు మణిదీప్ కో ఆప్షన్ సభ్యుడు రామయ్య ఇతర ప్రజాప్రతినిధులు, బీ ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గణేష్ గౌడ్ ఉపాధ్యక్షుడు భీమయ్య గ్రామ అధ్యక్షుడు తిరుపతి నాయకులు శ్రీకాంత్ వెంకటేష్ గౌడ్,శ్రీనివాస్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## టి 20 క్రికెట్ పోటీలకు బెల్లంపల్లి జట్టు

**బెల్లంపల్లి మే 24. సూర్య మేజర్ న్యూస్**

హైదరాబాద్ ఘట్కేసర్ లోని ఆర్ కె గ్రౌండ్స్ లో ఐదు రోజుల పాటు జరగనున్న రాష్ట్ర స్థాయి ఇన్విటేషన్ అండర్ 19 టి 20 క్రికెట్ పోటీల్లో బెల్లంపల్లి జట్టు పాల్గొంటున్నది. ఈ లీగ్ కం నాకౌట్ టోర్నమెంట్ లో తమ జట్టు మంచి ప్రతిభ కనబరచనున్నట్లు తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ బెల్లంపల్లి కార్యదర్శి అల్లం



వెంకటేశ్వర్లు తెలిపారు. జట్టు కోచ్ గా జాడి శేఖర్, మేనేజరుగా అల్లం గౌతమ్ వ్యవహారిస్తున్నారు.

## వివహానికి హజరై నూతన వదువరులను వధూవరులను ఆశీర్వదించిన నాతరి స్వామి

**బెల్లంపల్లి మే 24 సూర్య మేజర్ న్యూస్**

బెల్లంపల్లి నియోజకవర్గంలోని మాదారం సూరబి ఫంక్షన్ హాల్లో జరిగిన సైదాం తిరుపతి ప్రమీల కూతురు వాసవి -అజయ్ కుమార్



వివాహానికి హాజరై నూతన వదువరులను ఆశీర్వదించిన బెల్లంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నాతరీ స్వామి ఈ కార్యక్రమంలో డి సి సి జిల్లా ఉపాధ్యక్షులు తొంగల మల్లేష్ భావానపల్లి స్వామి, కనుకుంట్ల రాజేష్, సమ్మిరెడ్డి తదితరులు పాలుగోన్నారు.

## బాధిత కుటుంబానికి సర్పంచ్ ఆర్థిక సహాయం

**లక్ష్మణచాంద : మే,24 సూర్య మేజర్ న్యూస్ :**

మండలంలోని కనక పూర్ గ్రామానికి చెందిన కోండ్ర గంగవ్వ ఇటీవల అనారోగ్యం తో మృతి చెందగా బుధవారం గ్రామ సర్పంచ్ సుక్కు రాజవ్వ, ముత్తన్న వారి కుటుంబ సభ్యులు 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి తన ఉదారతను చాటు కొన్నారు. గంగవ్వ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.ఆయన వెంట పంచాయితీ కార్యదర్శి రవీందర్ గ్రామస్థులు ఉన్నారు.



# ఎస్సీ, ఎస్టీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం ఏరియా వర్క్ షాప్ పిట్ కార్యదర్శిగా కర్రేవుల శ్రీనివాస్

**నస్పూర్, మే 24, సూర్య మేజర్ న్యూస్:**

ఎస్సీ, ఎస్టీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం 140/2018 శ్రీరాంపూర్ ఏరియా పిట్ సెక్రెటరీగా కర్రేవుల శ్రీనివాస్ను నియమించారు. బుధవారం ఏరియా కన్వీనర్ దేగల ప్రవీణ్ కుమార్, ఏరియా కమిటి సభ్యుల ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ ఏరియా వర్క్ షాప్ పై నూతన పిట్ కమిటి నియమించారు. ఈ కార్యక్రమంలో ఏరియా నాయకులు కో కన్వీనర్ నక్క.సుమన్, అడ్వైజర్ గునిగంటి నర్సింగ్ రావు,ట్రెజరర్ గోదారి మురళి,జాయింట్ సెక్రెటరీ అందే వెంకటేష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ వేల్పుల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## కంటి వెలుగు శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**కడెం, మే 24 సూర్య మేజర్ న్యూస్:**

అంబారి పేట్ గ్రామపంచాయతీలోని ప్రజలు కంటి వెలుగు శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కొప్పుల లక్ష్మి



లచ్చన్న అన్నారు బుధవారం గ్రామంలో ఏర్పాటుచేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించారు ఈ శిబిరంలో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలు,మందులను ఇవ్వడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో దస్తురాబాద్ హెచ్ఈఓ వేణుగోపాల్, డాక్టర్ నాగరాజ్, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## సీఎంకి,ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలిసిన పంచాయతీ కార్యదర్శిలు

**ఆసిఫాబాద్ ప్రతినిధి 24మే సూర్య మేజర్ న్యూస్**

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేకి మర్యాద పూర్వకంగా కాలిసినరు.



జూనియర్ పంచాయతీ కార్యదర్శులకూ సీఎం కేసీఆర్ తీపికబురు అందించారు.జేపీఎస్ సర్వీసును క్రమబద్ధీకరించాలని నిర్ణయించారు.ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ ,ఆసిఫాబాద్ ఎమ్మెల్యే శఆత్రం సక్కుకి జిల్లా జూనియర్ పంచాయతీ కార్యదర్శిలు ధన్యవాదాలు తెలిపిన జిల్లా అధ్యక్షుడు మరియు జిల్లా కమిటీ సభ్యులు హరీష్,లావణ్య,దివ్య,ప్రవీణ్,రోహిదాస్,నాగేష్,ప్రేమ్ కుమార్ ఉన్నారు.

## నేడు ఉపాధి హామీలో సోషల్ ఆడిట్ ప్రారంభం

**చింతలమానేపల్లి,మే23,సూర్య మేజర్ న్యూస్**

మండలం కేంద్రంలో బుదవారం నుంచి సోషల్ ఆడిట్ జరుగుతుందని ఎంపీడీవో మహేందర్ తెలిపారు. అయన



మాట్లాడుతూ మండలంలో ఉపాధి హామీ పథకం యొక్క పనులు 2020 డిసెంబర్ నుంచి 2023 మార్చి 31 వరకు 8కోట్ల 30 లక్షల రూపాయలకు సంబంధించిన రికవరీ కోసం ఆడిట్ జరుగుతుందనారు.మంగళావారం డిఆర్పిఎఫ్ ఎంపీడీఓకి రిపోర్ట్ చేశారు, మిగతావారు రేపటిలోగా రిపోర్ట్ చేస్తారన్నారు.

## యాదవ శంఖారావం కు రావాలని అరిగెలకు ఆహ్వానం

**ఆసిఫాబాద్ ప్రతినిధి 24 మే సూర్య మేజర్ న్యూస్**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఎఫ్ సి ఏ ఫంక్షన్ హాల్ లో ఈనెల 28న జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి



ఆధ్వర్యంలో నిర్వహించే యాదవ శంఖారావం కు రావాలని ఆ సంఘం ప్రతినిధులు జిల్లా కేంద్రంలోని అరిగెల నివాసంలో ఆయనను కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా యాదవ హక్కుల పోరాట సమితి మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు పెండ్లి అంజయ్య యాదవ్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్ల నుండి యాదవులు అధిక సంఖ్యలో హాజరై శంఖారావం ను జయప్రదం చేయాలని, ఈ సమావేశంలో యాదవుల ఐక్యత, అభివృద్ధి, రాజకీయ ,ప్రాదాన్యత, ఒగ్గు పూజారుల,కళాకారుల సమస్యల పైన చర్చించడం జరుగుతుందన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పశు సంవర్ధక శాఖ, సినిమాటోగ్రఫీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, బడుగుల లింగయ్య యాదవ్ ఎంపీ మరికొందరు హాజరుకానున్నారని వారు తెలిపారు. ఈ సందర్భంగా అరిగెలను వారు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి సంతోష్ యాదవ్, హాజీపూర్ మండల అధ్యక్షుడు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### గ్రామసభకు గైర్హాజురైన అధికారులపై చర్యలు తీసుకోవాలని వినతి

**ఆసిఫాబాద్ ప్రతినిధి 24 మే సూర్య మేజర్ న్యూస్ :** ఆసిఫాబాద్ గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభకు గైర్హాజురైన వివిధ శాఖల అధికారులపై చర్యలు తీసుకోవాలని బుధవారం పట్టణ నాయకులు జిల్లా అడిషనల్ కలెక్టర్ చాహత్ బాజ్పాయ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం దిశగా నిర్వహించబోయే గ్రామ సభకు వివిధ శాఖల అధికారులు గైర్హాజురు కావడం చాలా దారుణమని పేర్కొన్నారు. గతంలో గ్రామసభకు అధికారులు గైర్హాజురావడం తో గ్రామసభ బహిష్కరించినప్పటికీ రెండవసారి గ్రామసభ నిర్వహించిన అధికారులు గ్రామ సభకు రాకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. గ్రామ అభివృద్ధి ప్రజల కోసం నిర్వహించే గ్రామ సభకు వివిధ శాఖల అధికారులు హాజరు కాకపోవడంతో ప్రజల సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని వారు గ్రామ సభకు గైర్హాజురైన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సయ్యద్ నిసార్, ఉబెద్ బీన్ యాహియా, ఎండి అహ్మద్, షబ్బీర్ , షాహిద్ తదితరులు పాల్గొన్నారు.



సూర్య
గురువారం, 25 మే 2023

# క్షేత్రస్థాయిలో ప్రజలకు సుపరిపాలన అందించేందుకు సమీకృత కలెక్టరేట్ ఏర్పాటు

## - ప్రభుత్వ విప్, చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యులు బాల్క సుమన్

**మంచిర్యాల ప్రతినిధి,మే 24,సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో ప్రజలకు క్షేత్రస్థాయి సుపరిపాలన అందించేందుకు ప్రభుత్వం సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన







సముదాయాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రభుత్వ విప్, చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యులు బాల్క సుమన్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్‌లో నిర్మితమవుతున్న సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, జిల్లా, అదనపు కలెక్టర్లు డి. మధుసూదన్ నాయక్, వి. రాహుల్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, చెన్నూర్ - నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాగా ఏర్పడిన తరువాత ప్రజలకు క్షేత్రస్థాయిలో సుపరిపాలన అందించేందుకు అన్ని ప్రభుత్వ శాఖలకు ఏకం చేస్తూ సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల సముదాయం ఏర్పాటు చేయడం. జరుగుతుందని, ప్రజలకు ప్రభుత్వం తరుపున సేవలు అందించేందుకు అన్ని ప్రభుత్వ శాఖలను ఒకే చోట కేంద్రీకరించడం. జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే గ్రాండ్ ఫ్లోర్ పూర్తయిందని, మొదటి, రెండవ అంతస్తులలో పనులను త్వరగా పూర్తి చేయడం. జరుగుతుందని, హెలిప్యాడ్, ప్రహరీగోడ, ప్లాంటేషన్, అంతర్గత రహదారులు ఇతర అన్ని పనులను పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు ఏ సమస్య ఉన్నా ఒకే చోట అన్ని శాఖల అధికారుల సమన్వయంతో పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ప్రజల చిరకాల కోరిక అయిన మంచిర్యాల జిల్లాను ఏర్పాటు చేయడమే కాకుండా, వైద్య కళాశాల, నర్సింగ్ కళాశాల, సమీకృత కలెక్టరేట్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లాలో పర్యటించేందుకు సన్నాహాలు చేస్తున్నామని, ఈ పర్యటనలో భాగంగా సమీకృత కలెక్టరేట్ భవన సముదాయాన్ని ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభిస్తారని, అనంతరం వైద్య కళాశాల భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తారని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గంలో కాళేశ్వరం నుండి 1 లక్ష ఎకరాలకు నీరు అందించే 1 వేయి 658 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించ తలపెట్టిన చెన్నూర్ ఎత్తిపోతల పథకం, మందమర్రి పట్టణం సమీపంలో 500 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించబోయే పామాయిల్ ఫ్యాక్టరీ పనులకు భూమి పూజ చేస్తారని, గోదావరి నదిలో అంతర్గాం నుండి మంచిర్యాల వరకు నిర్మించబోయే. వంతెన పనులతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేస్తారని తెలిపారు. 1 లక్ష మందికి పైగా జిల్లా ప్రజలతో ముఖ్యమంత్రికి ఘనంగా స్వాగతం పలికి బహిరంగ సభ నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ముఖ్యమంత్రి పర్యటించే తేదీని త్వరలోనే ఖరారు చేస్తామని తెలిపారు. ఉద్యమ నాయకుడిగా ఎంతో అనుభవం వ్యక్తిగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని, ఈ క్రమంలో మంచిర్యాల జిల్లా ఎంతో వేగంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పని చేసే ప్రభుత్వమని, సర్వతోముఖాభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమాభివృద్ధి కొరకు అహర్నిశలు పాటు పడుతుందని తెలిపారు. ఈ నెల చివరి వారంలో కాని, జూన్ నెల మొదటి వారంలో కాని జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన ఉంటుందని, ప్రజలందరు కలిసికట్టుగా ముందుకు రావాలని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు మద్దతు ధర చెల్లించి వారి వద్ద నుండి పరిధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని, రైస్ మిల్లరు. ట్రాన్స్పోర్ట్స్ యజమానులు, అధికారులు సమన్వయంతో పరిధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయాలని, ధాన్యాన్నిపెద్దపల్లి,కరీంనగర్‌జిల్లాలతోసర్దుబాటు చేసుకుంటున్నామని, ఇప్పటికి చాలాపు 10 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కరీంనగర్ జిల్లాకు ఇప్పించడం జరిగిందని తెలిపారు. ఎన్నడూ లేని విధంగా పంట దిగుబడి రావడం జరిగిందని,ప్రభుత్వం కొనుగోలు చేయడంలో రైతులు సహకరించాలని, ఎదైనా సమస్య తలెత్తినట్లయితే ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 10వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జూన్ 2 నుండి 23వ తేదీ వరకు రెండు వారాల పాటు దశాబ్ది ఉత్సవాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, 9. సంవత్సరాల పాలనలో రాష్ట్రం అద్భుతమైన ప్రగతి, గొప్ప అభివృద్ధి సాధించిందని, రాష్ట్రంలో సాధించిన 'విజయాలను చాటి చెప్పేందుకు తలపెట్టిన దశాబ్ది ఉత్సవాలలో కుల,మత, పార్టీలకు అతీతంగా మమేకమై విజయవంతం చేయాలని తెలిపారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గాల వారిగా సమావేశాలు ఏర్పాటు చేసుకొని వేడుకలు నిర్వహించేందుకు కార్యచరణ రూపొందించడం జరుగుతుందని, చదువుల పండుగ, వ్యవసాయ పండుగ, మహిళా దినోత్సవంలాంటి అనేక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో అభివృద్ధి వేగవంతం అయిందని, మంచిర్యాల జిల్లాగా ఏర్పాటు అయిందని, లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించడంతో పాటు మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ఇచ్చి స్వచ్ఛమైన త్రాగునీరు అందించడం జరుగుతుందని, రైతుల కోసం, రైతుబంధు, రైతుభీమా అమలు చేయడం జరుగుతుందని, వృద్ధులు, దివ్యాంగులకు ఆసరా పథకం ద్వారా ఫైన్షన్ అందించడం జరుగుతుందని, తెలంగాణ ఆడబిడ్డ పెళ్ళికి కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాల ద్వారా ఆర్థిక చేయూత అందించడం జరుగుతుందని, గర్భిణుల ఆరోగ్యం కోసం కె.సి.ఆర్. కిట్ అందించడం జరుగుతుందని, ఇలాంటి అనేక ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. దశాబ్ది ఉత్సవాలను పండుగ వాతావరణంలో విజయవంతం చేసే విధంగా అందరు కలిసి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నాడు.

## యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలి

### -రాష్ట్ర పౌరసరఫరాలు, వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్

**ఆసిఫాబాద్ ప్రతినిధి 24 మే సూర్య మేజర్ న్యూస్.**






రైతుల సంక్షేమం అభివృద్ధి కొరకు ప్రభుత్వమే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా మద్దతు ధర చెల్లించి ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని రాష్ట్ర పౌరసరఫరాలు, వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి పౌరసరఫరాల శాఖ చైర్మన్ రవీందర్ సింగ్,ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాల శాఖ, సహకార శాఖ అధికారులతో యాసంగి ధాన్యం కొనుగోలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పౌరసరఫరాలు, వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా ప్రభుత్వమే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి మద్దతు ధర చెల్లించి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, అనంతరం ఈ ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా త్రాగునీరు, నీడ, ఇతర సౌకర్యాలను ఏర్పాటు చేయడంతో పాటు వృద్ధులు, దివ్యాంగ రైతులకు ప్రాధాన్యత ఇస్తూ ముందుగా వారి నుండి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియను త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు దృష్టి సారించాలని తెలిపారు.జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు, జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం తో కలిసి వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరి పంట సాగు చేసే మండలాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, టూ కం అయినా వాటిని వెంటనే రైస్ మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ధాన్యం కొనుగోలు సమయంలో సంబంధిత రైతుకు రసీదు అందించి ట్యాబ్లో వివరాలు నమోదు చేయడం జరుగుతుందని, ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాలలో డబ్బులు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గన్ని సంచులను సరఫరా చేయడం జరుగుతుందని, కొనుగోలు కేంద్రాల నుండి తరలించిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లు త్వరగా దిగుమతి చేసే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని, వడ్ల సేకరణలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల మేనేజర్, సహకార, వ్యవసాయ శాఖల అధికారులు,ఐకెపి అధికారులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించండి

### -లంబాడ హక్కుల పోరాట సమితి నిర్మల్ జిల్లా అధ్యక్షులు గోవింద నాయక్

**ఖానాపూర్ మే 24 సూర్య మేజర్ న్యూస్**

రోజురోజుకు ఎండలు తీవ్రం అవుతున్న పరిస్థితులో ఉపాధి హామీ కూలీలు పనిచేసే ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించడం



లేదని లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గోవింద్ నాయక్ ఆరోపించారు.వేసవి కావడంతో ఉపాధి కూలీలు ఎండలకు మాడిపోతున్నారని పని ప్రదేశాల్లో కాసేపు సేద తీరడానికి నీడ, త్రాగడానికి మంచి నీళ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పనులపై ఆధారపడి జీవించే పేద కూలీలు ఎండలు తీవ్రంగా ఉన్న పనులకు పోతున్నారని చాలా జిల్లాలో ఎండ దెబ్బకు కూలీలు మరణించారని దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వాధికారులు ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశాల్లో త్రాగునీరు,టెంట్,ప్రథమ చికిత్స కిట్స్,ఇతర సౌకర్యాలు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మండల అధ్యక్షులు అప్పవత్ ప్రభాకర్, రాము, రమేష్, భుక్య రమేష్, జరుపుల రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.